
హనుమాన్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్


ఎర్రగడ్డలోని హనుమాన్ ఆలయంలో పూజలు చేస్తున్న రాజ్యసభ సభ్యుడు ఎం.అనిల్ కుమార్ యాదవ్, ఎర్ర కృష్ణ కుమార్, నర్సింగ్‌రావు తదితరులు


వానరసేన ఆధ్వర్యంలో ప్రతాప్‌నగర్‌లో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఇటుక రాజు

ఘనంగా హనుమాన్ జయంతి

● ఆలయాల్లో ప్రత్యేక పూజలు ● పలుచోట్ల అన్నదానం


ఫిలింనగర్‌లో పూజాధికాలు నిర్వహించిన కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్


యూసుఫ్‌గూడ వెంకటగిరిలోని శ్రీ వీరాంజనేయస్వామి ఆలయంలో జరిగిన పూజల్లో వివిధ పార్టీల నాయకులు


అన్నదానం ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ బాబాఫసియుద్దీన్


బల్కంపేట వీరహనుమాన్ వ్యాయామశాలలో హనుమంతుడి విగ్రహానికి పూజలు చేస్తున్న సీఐ శ్రీనాథ్‌రెడ్డి

బంజారాహిల్స్/బోరబండ/బేగంపేట/అమీర్‌పేట/ఎర్రగడ్డ/ ఖైరతాబాద్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): హనుమాన్ జయంతి వేడుకలు శనివారం వాడవాడలా ఘనంగా జరిగాయి. ఆలయాల్లో ఉదయం నుంచి ప్రత్యేక పూజాధికాలు నిర్వహించారు. బంజారాహిల్స్ రోడ్డు నెంబరు.12 స్వయంభు లక్ష్మీనర్సింహస్వామి(స్వర్ణ) ఆలయంలో హరే కృష్ణ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో ఉదయం అభిషేకం అనంతరం ఏకరుద్రాభిషేకం నిర్వహించి నైవేద్యం సమర్పించారు. పంజాగుట్ట ప్రతాప్‌నగర్‌బస్తీలో వానరసేన అధ్యక్షుడు నల్ల శివ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానం కార్యక్రమాన్ని టీఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఇటుక రాజు, సోమాజిగూడ కార్పొరేటర్ వనం సంగీతాయాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నల్ల శివ మాట్లాడుతూ ప్రతి యేటా తాము హనుమాన్ జయంతిని వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. రెండువేల మందికి అన్నదానం చేసినట్లు తెలిపారు. సాయంత్రం నిర్వహించిన హనుమాన్ శోభాయాత్ర ఘనంగా జరిగింది. కార్యక్రమంలో శ్రీ సంకల్ప సంస్థ అధినేత రాజేష్, అశ్విని, శాంతికుమార్, శివకుమార్, అజయ్, మధు, సాయి కుమార్ పాల్గొన్నారు. ఫిలింనగర్‌లోని వివిధ ఆలయాల్లో కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ పూజాధికాలు నిర్వహించారు. ఎస్పీఆర్‌హిల్స్ క్రీడాప్రాంగణంలోని హనుమాన్ ఆలయంలో రెహ్మత్ నగర్ కార్పొరేటర్ సి.ఎన్.రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. సనత్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని ఉదయ్‌నగర్, భగత్‌సింగ్ గ్రౌండ్, జెక్ కాలనీ తదితర ప్రాంతాల్లో నిర్వహించిన పూజల్లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు. హనుమాన్ భక్తుల ఆధ్వర్యంలో ఖైరతాబాద్ శాఖ మైదానంలో అన్నదానం చేశారు. నిర్వాహకులు కిశోర్, నాగరాజు పాల్గొన్నారు.


హనుమాన్ మహాహారతి ఇస్తున్న హరే కృష్ణ మూవ్‌మెంట్ నిర్వాహకులు


బేగంపేట ప్రకాష్‌నగర్‌లోని శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయం ప్రాంగణంలో కొలువైన ఆనంద దత్తసాయి ఆలయంలో షష్ఠమి వార్షికోత్సవాన్ని ఆలయ నిర్వాహకులు ఘనంగా నిర్వహిస్తున్నారు. రెండు రోజులుగా జ్యోతిర్లింగాల అభిషేకం, చండీహోమంతోపాటు అన్నదానం చేశారు.
● హైదరాబాద్ సిటీ, ఆంధ్రజ్యోతి


అమీర్‌పేట డివిజన్‌లోని హనుమాన్ ఆలయంలో నూతన విగ్రహ ప్రతిష్ఠ ప్రత్యేక కార్యక్రమంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే తలసాని, మాజీ కార్పొరేటర్ శేషుకుమారి


రాజ్‌నగర్ హనుమాన్ ఆలయంలో పూజల అనంతరం ఆంజనేయస్వామి


ఎస్పీఆర్‌హిల్స్ క్రీడాప్రాంగణంలోని హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న కార్పొరేటర్ సి.ఎన్.రెడ్డి


ఖైరతాబాద్ గణపతి వద్ద భజరంగ్ భక్త బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కార్పొరేటర్ విజయారెడ్డి, బీఆర్ఎస్ నేత మన్నె గోవర్ధన్‌రెడ్డి తదితరులు


వికాసపురి కాలనీలో పూజలు చేస్తున్న మాజీ కార్పొరేటర్ కిలారి మనోహర్, నిర్వాహకులు బొట్టు విజయకుమార్ గణేశ్ తదితరులు


విద్యార్థినికి ఆర్థిక సాయం చేస్తున్న రామిరెడ్డి, జయలక్ష్మి

రైతుబిడ్డ ఉన్నత చదువుకు ఆర్థిక సాయం

బేగంపేట, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): రైతుబిడ్డ ఉన్నత చదువుకు నాగిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మునగాల రామిరెడ్డి, జయలక్ష్మి దంపతులు ఆర్థిక సాయం చేశారు. గురునానక్ కళాశాలలో బీటెక్ చదువుతున్న రాజన్నసిరిసిల్ల జిల్లాకు చెందిన రైతుబిడ్డ సౌమ్య ఒక సంవత్సరం ఫీజు రూ. 35వేలను ఆర్థిక సాయంగా శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు మాట్లాడుతూ సమాజం మనకు ఏమి ఇచ్చిందనే కంటే.. మనం సమాజానికి ఏమి ఇస్తున్నామన్నదే ముఖ్యమన్నారు. కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధులు పాల్గొన్నారు.


స్వచ్ఛభారత్ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు రాఘవరెడ్డి, సూర్యవినాయక్

పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం

బేగంపేట, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): పరిసరాలు శుభ్రంగా ఉన్నప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని బీజేపీ నాయకులు రాఘవరెడ్డి, సూర్యవినాయక్ అన్నారు. శనివారం సోమాజిగూడ డివిజన్‌లో పార్టీ నాయకులతో కలిసి స్వచ్ఛభారత్ నిర్వహించారు. రోడ్లను శుభ్రం చేయడంతో పాటు చెత్తాచెదారాన్ని తొలగించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కృష్ణారెడ్డి, రామచంద్ర యాదవ్, స్వరాజ్ పాల్గొన్నారు.

కార్పొరేట్ వ్యవసాయ విధానాలను ప్రతిఘటించాలి

చిక్కడపల్లి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): కార్పొరేట్ అనుకూల వ్యవసాయ విధానాలను ప్రతిఘటించాలని తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి తీగల సాగర్ పిలుపునిచ్చారు. అఖిల భారత కిసాన్ సభ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లోని తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర కార్యాలయంలో ఆలిండియా కిసాన్‌సభ జెండాను సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి ఆవిష్కరించారు. సాగర్ మాట్లాడుతూ కేంద్రం వ్యవసాయరంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించే విధానాన్ని తిప్పికొట్టాలన్నారు. కార్యక్రమంలో నాగయ్య, చంద్రారెడ్డి, ప్రసాదరావు, శోభన్, శివకుమార్, ఆంజనేయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలం ఆక్రమించిన ఇద్దరిపై కేసు

బంజారాహిల్స్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ స్థలం ఆక్రమించిన ఇద్దరిపై క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. జూబ్లీహిల్స్ రోడ్డు నెంబరు.46 అంబేడ్కర్‌నగర్‌కు ఆనుకొని ఉన్న మస్తాన్‌నగర్‌లో గతంలో ప్రభుత్వం జేఎన్‌యూఆర్ఎం కింద ఇళ్ల నిర్మాణాలు చేసింది. వీటి పక్కనే ప్రభుత్వ స్థలం ఉంది. జేఎన్‌యూఆర్ఎంలో పట్టాలు తీసుకొని నివాసముంటున్న కొంతమంది దాదాపు 800 గజాల ప్రభుత్వ స్థలంలో భారీ షెడ్డు నిర్మించారు. సమాచారం అందుకున్న షేక్‌పేట తహసీల్దార్ అనితారెడ్డి సిబ్బందితో వాటిని తొలగించారు. ఈ సందర్భంగా సిబ్బందిపై బస్తీకి చెందిన చాగంటి వెంకన్న, అరుణతో పాటు మరికొందరు దురుసుగా ప్రవర్తించారు. ప్రభుత్వ స్థలం ఆక్రమించడంతో సిబ్బందిని అడ్డుకున్న వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు బీఎన్ఎస్ 329(3), 324(4), 79, 221, 222 రెడ్ విత్ 3(5) సెక్షన్ల కింద కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పెళ్లి చేసుకోవాలని యువతికి వేధింపులు

బంజారాహిల్స్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఇద్దరు ప్రేమించుకున్నారు. ప్రియుడు మద్యానికి బానిసవడంతో ఆమె దూరంగా ఉంటుంది. వినిపించుకోకుండా ఆమె వెంటనే పడి పలు విధాలుగా వేధింపులకు గురిచేయడంతో పాటు దాడి చేసిన యువకుడిపై కేసు నమోదైంది. నగరానికి చెందిన యువతి ప్రైవేట్ ఉద్యోగి. 2015లో సుమంత్‌తో పరిచయం ఏర్పడింది. ఇద్దరూ ప్రేమించుకున్నారు. పెళ్లి చేసుకోవాలనుకున్నారు. ఇంతలో సుమంత్ మద్యానికి బానిసయ్యాడు. పదే పదే యువతిని డబ్బు అడిగి తీసుకునేవాడు. అతడి దురలవాట్లను భరించలేక యువతి పెళ్లికి నిరాకరించింది. అప్పటి నుంచి సుమంత్ ఆమె వెంట పడుతూ వేధింపులకు గురిచేయడం మొదలు పెట్టాడు. రెండు రోజుల క్రితం దాడి చేశాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి


యువతులతో అసభ్య ప్రవర్తన

బంజారాహిల్స్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఆస్తి వివాదం నేపథ్యంలో ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి సీసీ కెమెరాలు పెట్టేందుకు విధ్వంసం సృష్టించడమే కాకుండా యువతుల పట్ల అసభ్యంగా ప్రవర్తించారు కొంతమంది. బంజారాహిల్స్ ఫస్ట్‌ల్యాన్సర్‌కు చెందిన జైనాబున్నిసా గృహిణి. భర్త 2023లో మరణించాడు. ముగ్గురు కుమార్తెలు, కుమారుడు, మామ షేక్ సుల్తానుద్దీన్‌తో కలిసి నివాసముంటుంది. కాగా, షేక్ సుల్తానుద్దీన్‌కు ఏడుగురు కుమార్తెలు. అతడి ఆస్తిని ఎలాగైన హస్తగతం చేసుకోవాలని వారు ప్రయత్నాలు ఆరంభించారు. ఇదిలా ఉండగా, ఈనెల 10న జైనాబున్నిసా తన కుమారుడితో కలిసి జూబ్లీహిల్స్‌కు వెళ్లింది. ముగ్గురు కుమార్తెలు ఇంట్లో ఒంటరిగా ఉన్నారు. కాగా, జైనాబున్నీసా ఆడపడుచులు మిసాబ్, ఆసిఫా మరో అడపడుచు కుమారుడు మొయినుద్దీన్ ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి సీసీ కెమెరాలు పెట్టించేందుకు ప్రయత్నించారు. ఇంట్లో ఉన్న సామాన్లను పగలగొట్టారు. అడ్డుకునేందుకు ప్రయత్నించిన కుమార్తెల పట్ల అసభ్యంగా ప్రవర్తించారు. విషయం తెలుసుకున్న జైనాబున్నిసా బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

స్పా ముసుగులో వ్యభిచారం

ఖైరతాబాద్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): స్పా ముసుగులో వ్యభిచారం నిర్వహిస్తున్న ఓ సెంటర్‌పై పోలీసులు దాడి చేసి నిర్వాహకుడిని అరెస్టు చేశారు. మహిళలను రక్షించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖైరతాబాద్ నవీన్‌నగర్‌లో స్పా ముసుగులో వ్యభిచారం నిర్వహిస్తున్నారనే సమాచారంతో జాయ్ సెలూన్ అండ్ స్పా సెంటర్‌పై పోలీసులు దాడి చేశారు. నిర్వాహకుడు చెవిటి హరితేజను అరెస్ట్ చేయడంతో పాటు అక్కడున్న పలువురు మహిళలను పోలీసులు కాపాడారు. అనంతరం పునరావాస కేంద్రానికి తరలించారు.

కీసరగుట్టకు వెళ్లిన వ్యక్తి అదృశ్యం


విశ్వరూపచారి

ఖైరతాబాద్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): శివరాత్రి సందర్భంగా కీసరగుట్టకు వెళ్లిన వ్యక్తి కనిపించకుండా పోయాడు. ఖైరతాబాద్ న్యూ సీబీబీ క్వార్టర్స్‌కు చెందిన రాంపల్లి విశ్వరూపచారి(70) తమ్ముడి కుటుంబంతో కలిసి ఉంటాడు. ప్రతీ శివరాత్రికి కీసరగుట్టకు వెళ్తుంటాడు. ఈ యేడు శివరాత్రి ముందు రోజు ద్విచక్రవాహనంపై బయటకు వెళ్లాడు. తిరిగి రాలేదు. ఈనెల 10వ తేదీన ఖైరతాబాద్ పోలీస్‌స్టేషన్‌లో కుటుంబసభ్యులు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


సనత్‌నగర్ స్వామి టాకీస్ రోడ్డులో పేరుకుపోయిన చెత్త

స్వామి టాకీస్ రోడ్డులో తొలగించని చెత్త

బేగంపేట, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): సనత్‌నగర్ డివిజన్‌లో శానిటేషన్ అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో చెత్తకుప్పలు రోడ్లపై దర్శనమిస్తున్నాయి. రోజుల తరబడి చెత్తను తొలగించకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా హోటళ్లు, ఇళ్లలోని వ్యర్థ ఆహార పదార్థాలు డంప్ చేయడంతో వాటిని రోజూ తొలగించకపోవడం వల్ల తీవ్ర దుర్వాసన వస్తోంది. దీంతో సమీప దుకాణాల వ్యాపారులు, రహదారిపై రాకపోకలు సాగించే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా శానిటేషన్ సిబ్బంది చెత్తను తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.


దీన్‌దయాళ్‌నగర్‌లో స్థానికులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చింతల

మోదీ నాయకత్వంతో అన్నివర్గాలకు న్యాయం

● మాజీ ఎమ్మెల్యే చింతల

బంజారాహిల్స్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ప్రధాని మోదీ నాయకత్వంలో అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరిగిందని మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. బీజేపీ అధిష్ఠానం పిలుపు మేరకు 'గావ్ చలో-బస్తీ చలో' కార్యక్రమాన్ని శనివారం ఫిలింనగర్ దీన్‌దయాళ్‌నగర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా చింతల స్థానికులను కలిసి కేంద్రంలో బీజేపీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. బస్తీలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ ఖైరతాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గడ్డం వెంకటస్వామి, నాయకుడు ముద్దంగుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అమీర్‌పేట గురుద్వారాలో వైశాఖీ ఉత్సవాలు


అమృత్ పాన్ కార్యక్రమంలో భాగంగా మహిళలకు హోలీ బాప్టిజం ఇస్తున్న మతగురువులు

అమీర్‌పేట, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): అమీర్‌పేటలోని గురుద్వారా ప్రబంధక్ కమిటీ ఆధ్వర్యంలో వైశాఖీ ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. మూడు రోజులపాటు నిర్వహించే వేడుకల్లో భాగంగా తొలిరోజైన శనివారం అమృత్ సంచార్(హోలీ బాప్టిజం) కార్యక్రమాన్ని నిర్వహించారు. సిక్కు మత గురువులు (రాగి జత్థాస్) గుర్బాణీ కీర్తనలు ఆలపిస్తూ గురుగ్రంథాన్ని పఠిస్తూ అమృత్‌పాన్ (పవిత్ర పానీయం)ను తయారు చేశారు. సిక్కు మత సాంప్రదాయాలను పాటిస్తూ, సిక్కు మతాన్ని అధికారికంగా అంగీకరించేందుకు ముందుకు వచ్చిన వారికి ఈ పానీయాన్ని అందజేశారు. హోలీ బాప్టిజంగా పేర్కొనే ఈ క్రతువు ద్వారా సిక్కు యువతి, యువకులు, పిల్లలు, మహిళలు అమృత్‌పాన్‌ను స్వీకరించారు. పవిత్రపానీయాన్ని తీసుకున్న వారు జీవితాంతం సిక్కు మత నిబంధనలైన కేశ్, కడా, కంగా, కృపాణ్, కచేరాగా పేర్కొనే ఐదు నిబంధనలు విధిగా పాటించాల్సి ఉంటుందని సిక్కు మతగురువులు వెల్లడించారు. ప్రబంధక్ కమిటీ గురుద్వారా సాహెబ్ అధ్యక్ష, కార్యదర్శులు సర్దార్ దర్శన్‌సింగ్, సర్దార్ సురేందర్‌సింగ్, ఉపాధ్యక్షులు సర్దార్ కుశ్వంత్‌సింగ్, సర్దార్ లాహోర్ సింగ్, ఛైర్మన్ సర్దార్ అజిత్‌సింగ్ తదితరులు ఈ కార్యక్రమాలను పర్యవేక్షించారు. గురుద్వారాకు వచ్చిన భక్తులు, బాటసారులకు వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు గురుద్వారా సభ్యులు, స్థానికులు షర్బత్, తాగునీటిని పంపిణీ చేశారు.


వైశాఖీ ఉత్సవాలకు రావాలని కోరుతూ ఎమ్మెల్సీ కవితకు ఆహ్వానం అందజేస్తున్న సిక్కులు, పక్కన మాజీ కార్పొరేటర్ శేషుకుమారి


ఏపీ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ కోటేశ్వరరావును సన్మానిస్తున్న మోహన్‌నాయుడు

సామాజిక సేవలో మోహన్‌నాయుడు

అమీర్‌పేట, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): సామాజిక సేవలో స్పెక్ట్రమ్ గ్రూప్ అధినేత డాక్టర్ మారినేని మోహన్‌నాయుడు చూపుతున్న చొరవ అభినందనీయమని ఏపీ గ్రథాలయ పరిషత్ చైర్మన్ బోనుగుంట్ల కోటేశ్వరరావు అన్నారు. శుక్రవారం విజయవాడలోని శాప్ కార్యాలయంలో శాప్ చైర్మన్ రవినాయుడుతో కలిసి కోటేశ్వరరావును మోహన్‌నాయుడు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ దాదాపుగా రెండు దశాబ్దాలుగా పుస్తక రచన, ప్రచురణ రంగంలో మోహన్ నాయుడు ప్రశంసనీయమైన ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారని కొనియాడారు. అనంతరం రవినాయుడు మాట్లాడుతూ ఏపీలోని గ్రంథాలయాల అభివృద్ధిలో స్పెక్ట్రమ్ గ్రూప్ భాగస్వామ్యం కావాలని ఆకాంక్షించారు.

30 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలి

రాంనగర్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న 30 వేల టీచర్ పోస్టులను భర్తీ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డికి శనివారం ఎంపీ ఆర్.కృష్ణయ్య లేఖ రాశారు. ఇందుకు సంబంధించిన వివరాలను బీసీ భవన్‌లో ఆయన విలేకరులకు తెలిపారు. ప్రభుత్వ పాఠశాల్లో 8వేలు, ఎయిడెడ్ పాఠశాలల్లో 5,900, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకుల పాఠశాలల్లో 7వేలు, ఆదర్శ పాఠశాలల్లో 6,500, కస్తూర్బా పాఠశాలల్లో 2 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఖాళీల వల్ల విద్యార్థులకు సరైన విద్య అందడం లేదని పేర్కొన్నారు.

అమ్మవార్లకు విశేష పూజలు

చందానగర్, ఏప్రిల్12(ఆంధ్రజ్యోతి): భక్తిభావం క్రమశిక్షణ జీవితానికి నిదర్శనం అని శిల్పాఎన్‌క్లేవ్ లక్ష్మీగణపతి ఆలయ ప్రధాన అర్చకులు మురళీధర్‌శర్మ అన్నారు. లక్ష్మీగణపతి ఆలయంలో పౌర్ణమి సందర్భాన్ని పురస్కరించుకొని శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు భ్రమరాంబికాదేవికి హోమం, పంచామృతాభిషేకాలు, అర్చనలతో విశేష పూజలు చేశారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, భక్తులు ఉన్నారు. పీజేఆర్ ఎన్‌క్లేవ్ జగద్రక్షక శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప ఆలయంలోని మాతకు ప్రత్యేక పూజలు చేశారు. హోమం, పంచామృతాభిషేకాలు, అర్చనలు అనంతరం అమ్మవారికి పుష్పాలంకరణ చేసి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదలు అందజేశారు. కార్యక్రమంలో భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు. చందానగర్ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలోని భవానీమాత ఆలయంలో పూజలు చేశారు.



చిలకలగూడ సవరాలబస్తీలో బీఆర్ఎస్ యువ నాయకుడు పొగర్తి భువనరావు అధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మారావు గౌడ్, కార్పొరేటర్ సామల హేమ తదితరులు (బౌద్ధనగర్ - ఆంధ్రజ్యోతి)



కార్ఖానా కాకాగూడలోని శ్రీ హనుమాన్ దేవాలయం వద్ద విగ్రహానికి ఆలయ కమిటీతో కలిసి పూజలు నిర్వహించిన కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జె.రామకృష్ణ, సిద్ధాంతి హేమంత్‌శర్మ తదితరులు (మారేడుపల్లి-ఆంధ్రజ్యోతి)



హనుమాన్ జయంతి కార్యక్రమానికి హాజరైన తలసాని శ్రీనివాస్ యాదవ్



సికింద్రాబాద్‌లోని తాడ్‌బండ్ దేవాలయ ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న సీపీ సీవీ ఆనంద్ (బోయినపల్లి - ఆంధ్రజ్యోతి)



తాడ్‌బండ్ దేవాలయంలో భక్తులను ఆకట్టుకుంటున్న రంగురంగుల పూల అలంకరణ (బోయినపల్లి - ఆంధ్రజ్యోతి)



మజ్జిగ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్, కాంగ్రెస్ నాయకురాలు నాగనేని సరిత



హనుమజ్జయంతి వేడుకల్లో పాల్గొన్న మేకల సారంగపాణి



హనుమజ్జయంతి వేడుకల్లో పాల్గొన్న ఆదం సంతోష్‌కుమార్

ఘనంగా హనుమాన్ విజయ యాత్ర

- భక్తిపారవశ్యంలో ఓలలాడిన లష్కర్ పురవీధులు

సికింద్రాబాద్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): జై బోలో భజరంగ భళీ...... వాయుపుత్ర హనుమాన్ కీ జై... అనే నినాదాలతో శనివారం లష్కర్ మారుమోగిపోయింది. కాషాయ పతాక రెపరెపలు, ఆంజనేయ స్వామి పాటలతో పురవీధులు భక్తిపారవశ్యంలో ఓలలాడాయి. సికింద్రాబాద్, సనత్‌నగర్, కంటోన్మెంట్‌లలోని కాలనీలు, బస్తీలు, ప్రధాన రహదారులు, అంతర్గత వీధులు ఆంజనేయ దండకంతో వీనుల విందుగా మారాయి. తాడ్‌బండ్ ఆంజనేయస్వామి దేవాలయం సహా ఆయా ప్రాంతాల్లోని ఆంజనేయస్వామి ఆలయాలు, ఇతర దేవాలయాలు భక్తజనంతో కిటకిటలాడాయి. ప్రజాప్రతినిధులు, అధికార, అనధికార ప్రముఖులు వేడుకల్లో పాల్గొని, ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు జరిపారు. తాడ్‌బండ్ జంక్షన్ వద్ద హర్యామన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రకాష్ భాంటియా ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసి భక్తులకు అన్నప్రసాదం, మజ్జిగ పంపిణీ చేశారు. సామల రాఘవరెడ్డి, ప్రేమ్‌ముదిరాజ్, అజిత్, ఇటికె శ్రీకిషన్ తదితరులు పాల్గొన్నారు.

బోయినపల్లి పెద్దతోకట్టలోని దాసాంజనేయ స్వామి దేవాలయం, బాలంరాయి హనుమాన్ మందిర్, సీతారాంపూర్‌లోని శివపంచాయతన హనుమాన్ దేవాలయం తదితర ఆలయాల్లో జరిగిన వేడుకలకు కంటోన్మెంట్ పాలక మండలి మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, మాజీ సభ్యురాలు జంపన విద్యావతిలు హాజరై, ప్రత్యేక పూజలు జరిపారు. మైలార్‌గడ్డలోని హనుమాన్ వ్యాయామశాల, సీతాఫల్‌మండి సురేష్ టాకీసు, పార్సిగుట్ట, బ్రాహ్మణబస్తీ, వారాసిగూడ తదితర ప్రాంతాల్లో జరిగిన వేడుకలకు బీజేపీ సికింద్రాబాద్ మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి హాజరై, పూజలు జరిపారు.



ఆంజనేయస్వామికి పూజలు చేస్తున్న జంపన ప్రతాప్, విద్యావతి



భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేస్తున్న ప్రకాష్ భాంటియా

పద్మారావునగర్‌లో..

బన్సీలాల్‌పేట్ డివిజన్ బోలక్‌పూర్‌లోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. బన్సీలాల్‌పేట్ వ్యాయామశాల, జబ్బార్ కాంప్లెక్స్ వద్ద నిర్వహించిన హనుమాన్ జయంతి కార్యక్రమానికి మాజీమంత్రి, సనత్‌నగర్ శాసనసభ్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ హాజరై పూజలో పాల్గొన్నారు.



తుకారాంగేట్ సంతోష్ స్వీట్‌హౌజ్ వద్ద ఇందిరా లక్ష్మీనగర్ బస్తీవాసులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రజలకు ఉచితంగా మంచినీటి ప్యాకెట్లను పంపిణీ చేశారు. - (అడ్డగుట్ట - ఆంధ్రజ్యోతి)



జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతశోభన్‌రెడ్డి శనివారం లాలాపేట్‌లోని వీరాంజనేయస్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. - తార్నాక, ఆంధ్రజ్యోతి



సికింద్రాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావుగౌడ్ శనివారం లాలాపేట్‌లోని వీరాంజనేయ స్వామి దేవాలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు. - తార్నాక, ఆంధ్రజ్యోతి



తుకారాంగేట్ పహాడి హనుమాన్ ఆలయంలో ఆలయ చైర్మన్ లక్ష్మణ్ ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఉత్సవాల్లో పార్టీల కతీతంగా పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు. (అడ్డగుట్ట - ఆంధ్రజ్యోతి)

తిరుమలగిరిలో

తిరుమలగిరి ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం పలు ప్రాంతాల్లోని ఆలయాలను కంటోన్మెంట్ శాసనసభ్యుడు ఎన్.శ్రీగణేష్ సందర్శించారు. శ్రీగణేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు చోట్ల మజ్జిగ పంపిణీ చేశారు. బొల్లారం డౌటన్ బజార్‌లోని దేవాదాయ ధర్మాదాయ శాఖకు చెందిన శ్రీహనుమాన్ దేవాలయం ఈఓ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. అన్న ప్రసాదం వితరణ చేశారు. మహిళా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి పూజలు చేశారు. అలాగే కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యుడు ప్యారసాని శ్యామ్‌కుమార్ శ్రీ పంచముఖి హనుమాన్ దేవాలయంలో పూజలు చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు నాగనేని సరిత శాస్త్రీనగర్‌లో మజ్జిగ పంపిణీ చేశారు.



పూజలు చేస్తున్న మాజీ బోర్డు సభ్యుడు ప్యారసాని శ్యామ్ కుమార్



స్వచ్ఛభారత్ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు రాఘవరెడ్డి, సూర్యవినాయక్

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి: బీజేపీ

బేగంపేట, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని బీజేపీ నాయకులు రాఘవరెడ్డి, సూర్య వినాయక్ అన్నారు. శనివారం సోమాజిగూడ డివిజన్‌లో పార్టీ నాయకులతో కలిసి బస్తీల్లో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. రోడ్లను శుభ్రం చేయడంతో పాటు చెత్త, చెదారాన్ని తొలగించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కృష్ణారెడ్డి, రాఘవేంద్ర యాదవ్, స్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మర్యాద పూర్వక కలయిక



బోయినపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రాగీరు ఆనంద్‌బాబుగౌడ్ శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిశారు. రాష్ట్రంలోనే అతి పెద్దదైన బోయినపల్లి వ్యవసాయ మార్కెట్ కార్యకలాపాల గురించి, రైతులు, వినియోగ దారుల సంక్షేమానికి తీసుకుంటున్న చర్యల గురించి సీఎంకు వివరించారు. మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హన్మంతరావు కూడా ఉన్నారు. - (సికింద్రాబాద్-ఆంధ్రజ్యోతి)



ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్

మనిషికి మతం లేదు.. మంచే మతం

రెజిమెంటల్‌బజార్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ అన్ని మతాలను సమానంగా చూస్తుందని, సెక్యురిలిజాన్ని కాపాడుతుందని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు. శనివారం సికింద్రాబాద్‌లో నిర్వహించిన క్రైస్తవ ఐక్యత ప్రార్థన సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... క్రిస్టియన్, ముస్లిం, హిందువులకు బైబిల్, ఖురాన్, భగవద్గీత ఎలాగో దేశానికి రాజ్యాంగం అలాంటిదని దానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని అన్నారు. మనిషికి మతం లేదు మంచే మతం కనుక మంచి ఏ మతంలో ఉన్న స్వీకరించాలని అన్నారు. క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ మత విశ్వాసాలను ఆచరిస్తూ ఇతర మతాలను గౌరవించాలని అన్నారు. నిర్వాహకులు డాక్టర్ ప్రభు మాట్లాడుతూ క్రైస్తవులలో ఐక్యతను పెంపొందించి, ఐకమత్యంతో ముందుకు వెళ్లడానికి సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వర్ రావు, రెవరెండ్ ప్రవీణ్ కుమార్, జీపీపీ ఉమెన్ అధ్యక్షురాలు టి.సునిత, ఎన్‌సీసీ జనరల్ సెక్రటరీ బిషప్ బక్క ఏలియా, కాంగ్రెస్ పార్టీ పరకాల అధ్యక్షుడు వినోద్‌కుమార్, హైకోర్టు అడ్వకేట్ డాక్టర్ సాల్మన్ రాజ్, రెవరెండ్ జీవరత్నం, రెవరెండ్ జీవన్ కుమార్, రెవరెండ్ పవన్ కుమార్,దివ్యవాణి చౌదరి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు



హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయం లోపల చేసిన అలంకరణలు

బోయినపల్లి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : హనుమాన్ జయంతిని పురస్కరించుకొని సికింద్రాబాద్ తాడ్‌బండ్ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఈఓ నరేందర్ అధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం నుంచే భక్తులు ఆలయానికి చేరుకుని స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. వేడుకలకు యాదాద్రి భవనగిరి జిల్లా కలెక్టర్ ఎం.హనుమంత రావు, సినీ నటి ప్రీతిజింతా, ఎమ్మెల్యేలె శ్రీగణేష్, మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు, కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద మల్లికార్జున్, బీజేవైఎం వైస్ ప్రెసిడెంట్ లడ్డు యాదవ్, దైవజ్ఞ శర్మలతో పాటు వివిధ పార్టీల నాయకులు, ప్రభుత్వం ఉన్నతాధికారులు, నగరం నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

- హనుమాన్ జయంతి విజయ శోభయాత్ర వేడుకలు తాడ్‌బండ్ ఆలయం వద్ద మహా హారతి అనంతరం శనివారం ప్రశాంత వాతావరణంలో ముగిసాయి. ఈ శోభాయాత్ర గౌలీగూడ నుంచి రాంకోటి, ఆర్టీసీ క్రాస్ రోడ్డు, అశోక్ నగర్, కవాడిగూడ, ఆర్పీ రోడ్డు, సుభాష్ రోడ్డు, ఎంజీ రోడ్డు, ప్యారడైజ్, జింఖానగ్రౌండ్స్, సిక్‌విలేజ్‌ల మీదుగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా శాంతియుత వాతావరణంలో తాడ్‌బండ్ దేవాలయానికి రాత్రి 7.45కు చేరుకుంది.



సుందరంగా అలంకరించిన మూలవిరాట్

- హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో ఐపీఎల్ మ్యాచ్ కోసం వచ్చిన సినీ నటి, పంజాబ్ కింగ్స్ జట్టు ఓనర్ ప్రీతి జింతా శనివారం తాడ్‌బండ్ దేవాలయం జరిగిన హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొని పూజలు చేశారు.



బేగంపేట ప్రకాష్‌నగర్‌లోని శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయం ప్రాంగణంలో కొలువైన ఆనంద దత్తసాయి దేవాలయంలో షష్ఠమి వార్షికోత్సవంలో భాగంగా ఆలయ నిర్వాహకులు గత రెండు రోజులుగా జ్యోతిర్లింగాల అభిషేకం, చండీహోమంతోపాటు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు - హైదరాబాద్ సిటీ, (ఆంధ్రజ్యోతి)

కనుల పండువగా గరుడ వాహన సేవ

రెజిమెంటల్‌బజార్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ శివాజీనగర్‌లో ఉన్న వేంకటేశ్వర పెరుమాళ్‌స్వామి వారి ఆలయం రెండు వందల ఏళ్ల పూర్తయిన సందర్భంగా జీరోద్ధారణ అష్టబంధన మహాసంప్రోక్షణ పూజల సందర్భంగా చివరి రోజు శుక్రవారం రాత్రి పురవీధులలో గరుడ వాహనంపై స్వామివారిని ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఏపీలోని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, డాక్టర్ కవిత దంపతులు, ఈవో సత్యమూర్తి, రినోవేషన్ కమిటీ చైర్మన్ మైనర్సారెడ్డి, సభ్యులు కనిరెడ్డి నరేందర్ రెడ్డి, వంగ నరేష్, రాయి వెంకటేష్, కేయం గోవిందన్, మంద నరేష్ కుమార్, కనుకుల శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ శోభాయాత్ర ప్రశాంతం

అడ్డగుట్ట, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : హనుమాన్ జయంతి సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా సికింద్రాబాద్‌లో భారీగా పోలీసులు మోహరించారు. నార్త్‌జోన్ డీసీపీ రష్మి పెరుమాళ్ పర్యవేక్షణలో ప్రధాన చౌరస్తాలో పోలీసుల పికెటింగ్, సీసీ ఫుటేజీలను పరిశీలించడం, సాయంత్రం వేళలో డీసీపీ ప్రధాన కూడళ్ల వద్ద బందోబస్తు నిర్వహించారు. మహంకాళి, మార్కెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు భారీగా మోహరించారు. కవాడిగూడ నుంచి సికింద్రాబాద్ మీదుగా వచ్చే శోభయాత్ర ప్రశాంతంగా జరిగేందుకు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. సికింద్రాబాద్ నుంచి వీర హనుమాన్ విజయ శోభాయాత్ర గౌలిగూడ నుంచి ప్రారంభం కాగా సాయంత్రం ఆరు గంటల సమయంలో తాడ్‌బండ్ హనుమాన్ ఆలయానికి యాత్ర చేరుకుంది.



సికింద్రాబాద్‌లో హనుమాన్ జయంతి బందోబస్తులో నార్త్‌జోన్ డీసీపీ రష్మి పెరుమాళ్

వైశాఖీ ఉత్సవాలు

అమీర్‌పేట, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): అమీర్‌పేటలోని గురుద్వారా ప్రబంధక్ కమిటీ ఆధ్వర్యంలో వైశాఖీ ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. మూడు రోజుల పాటు నిర్వహించే వేడుకల్లో భాగంగా శనివారం అమృత్ సంచార్(హోళీ బాప్టిజం) కార్యక్రమాన్ని నిర్వహించారు. సిక్కు మత గురువులు (రాగి జత్తాన్) గుర్బాణీ కీర్తనలు ఆలపిస్తూ గురు గ్రంథాన్ని పఠిస్తూ అమృత్‌పాన్(పవిత్ర పానీయం)ను తయారు చేశారు. హోళీ బాప్టిజంగా పేర్కొనే ఈ క్రతువు ద్వారా సిక్కు యువతి, యువకులు, పిల్లలు, మహిళలు అమృత్‌పాన్‌ను స్వీకరించారు. ప్రబంధక్ కమిటీ గురుద్వారా సాహెబ్ అధ్యక్ష, కార్యదర్శులు సర్దార్ దర్శన్‌సింగ్, సర్దార్ సురేందర్‌సింగ్, ఉపాధ్యక్షులు సర్దార్ కుశ్వంత్‌సింగ్, సర్దార్ లాహోర్ సింగ్, చైర్మన్ సర్దార్ అజిత్‌సింగ్ తదతరులు ఈ కార్యక్రమాలను పర్యవేక్షించారు. గురుద్వారాకు వచ్చిన భక్తులు, బాటసారులకు వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు గురుద్వారా సభ్యులు, స్థానికులు షర్బత్, మంచినీటిని పంపిణీ చేసారు.



అమృత్ పాన్ కార్యక్రమంలో భాగంగా హోళీ బాప్టిజం ఇస్తున్న మత గురువులు



టీబీ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్ల పంపిణీ

ఉచిత ఆహార కిట్ల పంపిణీ

అడ్డగుట్ట, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : టీబీ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా పౌష్టికాహార కిట్లను పంపిణీ చేస్తున్నట్లు టీబీ సీనియర్ ట్రీట్‌మెంట్ సూపర్‌వైజర్ సీవీఎన్ రాజు తెలిపారు. శనివారం అడ్డగుట్ట ప్రభుత్వ ఆరోగ్యకేంద్రంలో టీబీ సెంటర్‌లో ఉచితంగా దాదాపు యాభైమందికి పౌష్టికాహార కిట్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కిట్‌లో మంచినూనె ప్యాకెట్, గోధుమపిండి, వేరుశనగలు, మైసూర్‌పప్పు, కందిపప్పు, పెసరపప్పు ఉన్నాయి. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ సుబ్బారావు పాల్గొన్నారు.



విద్యార్థినికి ఆర్థిక సహాయం అందజేస్తున్న రామిరెడ్డి, జయలక్ష్మి

ఉన్నత చదువుకు ఆర్థిక సహాయం

బేగంపేట, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): రైతుబిడ్డ ఉన్నత చదువుకు నాగిరెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మునగాల రామిరెడ్డి, జయలక్ష్మి దంపతులు సహాయం అందచేశారు. జెక్ కాలనీకి చెందిన ట్రస్ట్ తెలుగు రాష్ట్రాల్లో ఎడ్యుకేట్-ఎంపవర్- ఎలివేట్ థీమ్‌లో సేవలను నిర్వహిస్తున్నారు. గురునానక్ కళాశాలలో బీటెక్ చదువుతున్న రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన రైతు బిడ్డ సౌమ్య చదువు నిమిత్తం ఒక సంవత్సరానికి ఫీజు రూ.35వేల ఆర్థిక సహాయాన్ని శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ సమాజం మనకు ఏమి ఇచ్చిందనే కంటే.. మనం సమాజానికి ఏమి ఇస్తున్నామన్నదే ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు.



ఏపీ గ్రంథాలయ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావును సన్మానిస్తున్న స్పెక్ట్రమ్స్ గ్రూప్ అధినేత మోహన్ నాయుడు

సామాజిక సేవలో మోహన్ నాయుడు

బేగంపేట, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): సామాజిక సేవలో స్పెక్ట్రమ్ గ్రూప్ అధినేత డాక్టర్ మారినేని మోహన్‌నాయుడు చూపుతున్న చొరవ అభినందనీయమని ఏపీ గ్రథాలయ పరిషత్ చైర్మన్ బోనుగుంట్ల కోటేశ్వరరావు అన్నారు. శుక్రవారం విజయవాడలోని శాప్ కార్యాలయంలో శాప్ చైర్మన్ రవినాయుడుతో కలిసి కోటేశ్వరరావును మోహన్‌నాయుడు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ దాదాపుగా రెండు దశాబ్దాలుగా పుస్తక రచన, ప్రచురణ రంగంలో మోహన్ నాయుడు ప్రశంసనీయమైన ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారని కొనియాడారు. అనంతరం రవినాయుడు మాట్లాడుతూ ఏపీలోని గ్రంథాలయాల అభివృద్ధిలో స్పెక్ట్రమ్ గ్రూప్ భాగస్వామ్యం కావాలని ఆకాంక్షించారు.